Depending on the changes in the gender, there will be corresponding changes in the verb and pronoun pattern in the Telugu language. Similarly, there will be changes in verbs and pronouns depending on the changes in the number. Notice such changes in the following sentences:

mā ūri pakkanē oka kālava undi.
మా ఊరి పక్కనే ఒక కాలవ ఉంది.
There is a canal by the side of our village.

mā ūrilō oka dēvālayam undi.
మా ఊరిలో ఒక దేవాలయం ఉంది.
There is a temple in our village.

mā tōṭalō oka jāma ceṭṭu undi.
మా తోటలో ఒక జామ చెట్టు ఉంది.
There is a guava tree in our garden.

mā ūri cuṭṭū mūḍu kālavalu unnavi.
మా ఊరి చుట్టూ మూడు కాలవలు ఉన్నవి.
There are three canals around our village.

mā ūrilō nālugu dēvālayālu unnavi.
మా ఊరిలో నాలుగు దేవాలయాలు ఉన్నవి.
There are four temples in our village.

mā tōṭalō padi jāma ceṭlu unnavi.
మా తోటలో పది జామ చెట్లు ఉన్నవి.
There are ten guava trees in our garden.

rēpu nā snēhituḍu vastāḍu.
రేపు నా స్నేహితుడు వస్తాడు.
My friend will come tomorrow.

rēpu mā snēhitulu vastāru
రేపు మా స్నేహితులు వస్తారు.
Our friends will come tomorrow.

unnadi, unnāḍu, vaccindi, veḷḷāḍu, kāsindi, pūsindi vanṭi śabdālu ēkavacanānni teliyacēstāyi. ru, lu, vu, yi śabdālu bahuvacanānni teliyacēstāyi. vaccāru, unnāru,
ఉన్నది, ఉన్నాడు, వచ్చింది, వెళ్ళాడు, కాసింది, పూసింది వంటి శబ్దాలు ఏకవచనాన్ని తెలియచేస్తాయి. రు, లు, వు, యి శబ్దాలు బహువచనాన్ని తెలియచేస్తాయి. వచ్చారు, ఉన్నారు,
In the Telugu language, words like 'unnadi' (it is), unnāḍu (he is), vacchindi (she / it came), veḷḷāḍu (he went), kāsindi (bore fruit), pūsindi (bloomed), denote singular number. Words which end in 'ru', 'lu,' 'vu,' 'yi,' denote plural number. For example: vaccāru (they came), unnāru (they are).

ī vindhamgā ēkavacanam, bahuvacanam vāḍaṭam jarugutundi.
ఈ విధంగా ఏకవచనం, బహువచనం వాడటం జరుగుతుంది.
Thus we use both singular and plural numbers.

ayitē konni padālaku mātram ēkavacana, bahuvacanālunnappaṭiki ekkuvagā bahuvacanamē vāḍutunṭāmu.
అయితే కొన్ని పదాలకు మాత్రం ఏకవచన, బహువచనాలున్నప్పటికి ఎక్కువగా బహువచనమే వాడుతుంటాము.
Though some words have both singular and plural forms, in most cases only plural form is used.

udā : pesalu, gōdhumalu, kandulu, vaḍlu,
ఉదా॥ పెసలు, గోధుమలు, కందులు, వడ్లు.
Example: **Pesalu** (green gram); **gōdhumalu** (wheat); **kandulu** (red gram), **vaḍlu** (paddy).

konni padālaku ēkavacanamē unḍadu. bahuvacanam mātramē vāḍāli. vāṭini nitya bahuvacanālu anṭām. udā : pālu, nīḷḷu.
కొన్ని పదాలకు ఏకవచనమే ఉండదు. బహువచనం మాత్రమే వాడాలి. వాటిని నిత్య బహువచనాలు అంటాం. ఉదా॥ పాలు, నీళ్ళు.
Some words do not have the singular form at all. We have to use them as plurals. They are called *nitya bahuvacanamulu* (forever plural forms). Examples: **pālu** (milk), **nīḷḷu** (water).

pāṭham-6 - పాఠం-6 - Lesson-6

sīta pūlu kōsindi.
సీత పూలు కోసింది.
Sīta plucked the flowers.

sīta erraṭi pūlu kōsindi.
సీత ఎర్రటి పూలు కోసింది.
Sīta plucked the red flowers.

pāpa navvindi.
పాప నవ్వింది.
The baby smiled.

pūla gaunu vēsukunna pāpa navvindi.
పూల గౌను వేసుకున్న పాప నవ్వింది.
The baby in the embroidered gown laughed.

intaku mundu manam sīta pūlu kōsindi annām. ipuḍu 'errani' pūlu kōsindi annāmu.
ఇంతకు ముందు మనం సీత పూలు కోసింది అన్నాం. ఇపుడు 'ఎర్రని' పూలు కోసింది అన్నాము.
Earlier we said, "Sīta plucked the flowers." Now we have said, "Sīta plucked the red flowers."

ī māṭala dwārā pūlu erragā unnāyani, pāpa pūla gaunu vēsukundani vivaraṇa istunnām. avē viśēṣaṇālu.
ఈ మాటల ద్వారా పూలు ఎర్రగా ఉన్నాయని, పాప పూల గౌను వేసుకుందని వివరణ ఇస్తున్నాం. అవే విశేషణాలు.
Thus we are explaining that the flowers are 'red' and the gown is embroidered. These words are adjectives.

ī kindi vākyālalō viśēṣaṇālu gurtincaṇḍi.
ఈ కింది వాక్యాలలో విశేషణాలు గుర్తించండి.
Point out the adjectives in the following sentences:

ā pedda ceruvulō erra tāmaralu unnāyi.
1. ఆ పెద్ద చెరువులో ఎర్ర తామరలు ఉన్నాయి.
There are red lilies in that big tank.

mī inṭi pakka inṭilō mā māmayya unnāḍu.
2. మీ ఇంటి పక్క ఇంటిలో మా మామయ్య ఉన్నాడు.
Your next-door neighbour is my maternal uncle.

rāmu nā kannā cālā cinnavāḍu.
3. రాము నా కన్నా చాలా చిన్నవాడు.
Rāmu is much younger than me.



amma gummam mundu pratirōjū muggu vēstundi.

4 అమ్మ గుమ్మం ముందు ప్రతిరోజూ ముగ్గు వేస్తుంది.

Mother daily decorates the doorway with patterns made with lines of flour.

ā nallagēṭu unnadē rāju illu.

5. ఆ నల్లగేటు ఉన్నదే రాజు ఇల్లు.

Rāju's house is the one with the black gate.

ataḍu dhairyavantuḍu.

6. అతడు ధైర్యవంతుడు.

He is a brave man.

ati telivi anarthadāyakam.

7. అతి తెలివి అనర్థదాయకం.

Over-smartness is harmful.

tūrpu vaipuna unna bhavanam granthālayam.

8. తూర్పు వైపున ఉన్న భవనం గ్రంథాలయం.

The east-side building is a library.

nīku rēpu tīyani māmiḍipaḷḷu istānu.

9. నీకు రేపు తీయని మామిడిపళ్ళు ఇస్తాను.

I will give you sweet mangoes tomorrow.

bengaḷūru pedda nagaram.

10. బెంగళూరు పెద్ద నగరం.

Bengalūru is a big city.

adi lōtaina ceruvu.

11. అది లోతైన చెరువు.

That is a deep tank indeed.

pustakam pedda ballamīda undi.

12. పుస్తకం పెద్ద బల్లమీద ఉంది.

The book is on the big table.

javābulu జవాబులు Answers

pedda, erra	inṭipakka	cālā
1. పెద్ద, ఎఱ్ఱ	2. ఇంటిపక్క	3. చాలా
red	next-door	much
pratirōju	nalla	dhairyavantuḍu
4. ప్రతిరోజు	5. నల్ల	6) ధైర్యవంతుడు
daily	black	brave
ati	tūrpu vaipuna	tīyani
7. అతి	8. తూర్పు వైపున	9. తీయని
over	east-side	sweet
pedda	lōtaina	pedda
10. పెద్ద	11. లోతైన	12. పెద్ద
big	deep	big

ilā nāmavācakam yokka guṇānni vivarangā ceppē padālanu viśēṣaṇālu anṭām. nāmavācakam gurinci vivaramgā, spaṣṭamgā ceppaḍāniki viśēṣaṇam kāvāli. ī padāla dwārā manam nāmavācakam gurinci ekkuva vivaraṇa ivvagalugutāmu. viśēṣaṇālanu inglīṣulō eḍjekṭives anṭāru.

ఇలా నామవాచకం యొక్క గుణాన్ని వివరంగా చెప్పే పదాలను విశేషణాలు అంటాం. నామవాచకం గురించి వివరంగా, స్పష్టంగా చెప్పడానికి విశేషణం కావాలి. ఈ పదాల ద్వారా మనం నామవాచకం గురించి ఎక్కువ వివరణ ఇవ్వగలుగుతాము. విశేషణాలను ఇంగ్లీషులో ఎడ్జెక్టివ్స్ అంటారు.

The adjective goes with a noun or pronoun adding to its meaning. Adjectives qualify the nouns that follow them adding value to the sentence.

pāṭham-7 - పాఠం-7 - Lesson - 7

manam cēsē panulannī kriyalu ani ceppukunnām kadā!
మనం చేసే పనులన్నీ క్రియలు అని చెప్పుకున్నాం కదా!
We have already explained that our actions are known as verbs.

rāmuḍu vaccāḍu.
రాముడు వచ్చాడు.
Rāmuḍu came.

rāju paḍḍāḍu.
రాజు పడ్డాడు.
Rāju fell.

sīta pāḍindi.
సీత పాడింది.
Sīta sang.

pāpa navvindi.
పాప నవ్వింది.
The baby smiled.

paina rāsina 'vaccāḍu', 'paḍḍāḍu', 'pāḍindi', 'navvindi' anēvi kriyāśabdālu. kriyāśabdālanu inglīṣulō verbs anṭāru.
పైన రాసిన 'వచ్చాడు', 'పడ్డాడు', 'పాడింది', 'నవ్వింది' అనేవి క్రియాశబ్దాలు. క్రియాశబ్దాలను ఇంగ్లీషులో వెర్బ్స్ అంటారు.
The underlined words in the above sentences are verbs indicating the action of the subject.

rāju venakki paḍḍāḍu.
రాజు వెనక్కి పడ్డాడు.
Rāju fell on his back.

sīta madhuramgā pāḍindi.
సీత మధురంగా పాడింది.
Sīta sang sweetly.

amma araṭipaḷḷu prēmatō iccindi.
అమ్మ అరటిపళ్ళు ప్రేమతో ఇచ్చింది.
Mother gave bananas with love.

pāpa kilakila navvindi.
పాప కిలకిల నవ్వింది.
The baby smiled charmingly.

kinda gīta gīsina padālu kriyāviśēṣaṇālu. avi kriyala gurinci teliyacēyu padālu. kriyalu eppuḍu jarugutāyō, ekkaḍa jarugutāyō, elā jarigāyō, entavaraku jarugutāyō teliyacēyu padālē kriyāviśēṣanālu. vīṭini inglīṣulō edverbs anṭāru.
కింద గీత గీసిన పదాలు క్రియావిశేషణాలు. అవి క్రియల గురించి తెలియచేయు పదాలు. క్రియలు ఎప్పుడు జరుగుతాయో, ఎక్కడ జరుగుతాయో, ఎలా జరిగాయో, ఎంతవరకు జరుగుతాయో, తెలియచేయుపదాలే క్రియావిశేషణాలు. వీటిని ఇంగ్లీషులో ఎడ్వెర్బ్స్ అంటారు.
The underlined words in the above sentences are adverbs. An adverb is a word which modifies or qualifies and expands the sense of a verb. So, an adverb goes with a verb adding to its meaning — when and where a certain action has taken place, and how long it has taken, etc.



ippuḍu viśēṣaṇālu, mariyu kriyāviśēṣaṇālatō kūrcina marikonni vākyālu cūddām.

ఇప్పుడు విశేషణాలు మరియు క్రియావిశేషణాలతో కూర్చిన మరికొన్ని వాక్యాలు చూద్దాం.

Let us study some more sentences containing adjectives (**viśēṣaṇālu**) and adverbs (**kriyāviśēṣaṇālu**).

nalla kukkapilla parugetti āḍutōndi.

1. నల్ల కుక్కపిల్ల పరుగెత్తి ఆడుతోంది.

The black puppy is running playfully.

ā pillalu prati ādivāram banti āṭa āḍatāru.

2. ఆ పిల్లలు ప్రతి ఆదివారం బంతి ఆట ఆడతారు.

Those children play ball games every Sunday.

malle mokka ninḍugā pūsindi.

3. మల్లె మొక్క నిండుగా పూసింది.

The jasmine plant is in full bloom.

rāṇi rangu pensil mukkalugā viricindi.

4. రాణి రంగు పెన్సిల్ ముక్కలుగా విరిచింది.

Rāṇi broke the colour pencil into pieces.

amma pullaṭi māmiḍikāyalu konnadi.
5. అమ్మ పుల్లటి మామిడికాయలు కొన్నది.
Mummy bought sour mangoes.

gōpāl telivaina abbāyi.
6. గోపాల్ తెలివైన అబ్బాయి.
Gōpāl is an intelligent boy.

rāju phuṭbāl bāgā āḍatāḍu
7. రాజు ఫుట్‌బాల్ బాగా ఆడతాడు.
Rāju plays football well.

rādha phlāṭ nālugava antasthulō undi.
8. రాధ ఫ్లాట్ నాలుగవ అంతస్థులో ఉంది.
Rādha's flat is on the fourth floor.

kāki ā pedda ceṭṭu mīda cakkagā gūḍu kaṭṭindi.
9. కాకి ఆ పెద్ద చెట్టు మీద చక్కగా గూడు కట్టింది.
The crow built its nest neatly on that big tree.

pillikūna gaḍapa dāṭalēka munduku paḍindi.
10. పిల్లికూన గడప దాటలేక ముందుకు పడింది.
Unable to cross the threshold, the feeble kitten fell headlong.

oka tellaṭipiṭṭa buḍungumani nīḷḷalō munigindi.
11. ఒక తెల్లటిపిట్ట బుడుంగుమని నీళ్ళలో మునిగింది.
A white bird suddenly dived into the water.

pedda gōḍa gaḍiyāram ṭhangumani ganṭa koṭṭindi.
12. పెద్ద గోడ గడియారం ఠంగుమని గంట కొట్టింది.
The big clock on the wall struck with a bang.

sāyantram gāli callagā vīstundi.
13. సాయంత్రం గాలి చల్లగా వీస్తుంది.
The evening breeze blows pleasantly.

pai vākyālu renḍusārlu cadivitē ēvi viśēṣaṇālu ēvi kriyāviśēṣaṇālu anē viṣayam cakkagā mīkē telustundi. sariaina javābu avunō kādō kindi paṭṭika cūsi telusikōnḍi. ilānṭi vākyālu konni mīru kūḍā rāyanḍi.

పై వాక్యాలు రెండుసార్లు చదివితే ఏవి విశేషణాలు ఏవి క్రియావిశేషణాలు అనే విషయం చక్కగా మీకే తెలుస్తుంది. సరియైన జవాబు అవునో కాదో కింది పట్టిక చూసి తెలుసుకోండి. ఇలాంటి వాక్యాలు కొన్ని మీరు కూడా రాయండి.

If you read the above sentences carefully, you will understand which words are adjectives and which ones are adverbs. Now write some similar sentences yourself. Verify your answers from the following list :

javābulu జవాబులు Answers

viśēṣaṇālu
విశేషణాలు
Adjectives

1. nalla నల్ల black
2. prati ప్రతి every
3. ....
4. rangu రంగు colour
5. pullaṭi పుల్లటి sour
6. telivaina తెలివైన intelligent
7. .....
8. nālugava నాలుగవ fourth
9. pedda పెద్ద big
10. ......
11. tellaṭi తెల్లటి white
12. pedda పెద్ద big
13. sāyantram సాయంత్రం evening

kriyāviśēṣaṇālu
క్రియావిశేషణాలు
Adverbs

1. parugetti పరుగెత్తి playfully
2. banti āṭa బంతి ఆట football
3. ninḍugā నిండుగా full
4. mukkalugā ముక్కలుగా into pieces
5. ......
6. .....
7. bāgā బాగా well
8. .....
9. cakkagā చక్కగా neatly
10. munduku ముందుకు headlong
11. buḍungumani బుడుంగుమని suddenly
12. ṭhangumani ఠంగుమని with a bang
13. callagā చల్లగా pleasantly

pāṭham-8 - పాఠం-8 - Lesson-8

manam ippuḍu cinna cinna vākyālu rāyaḍāniki siddamgā unnām.
మనం ఇప్పుడు చిన్న చిన్న వాక్యాలు రాయడానికి సిద్ధంగా ఉన్నాం
Now we are ready to write small sentences.

kāni ēdainā viṣayam ceppinappuḍu manam ceppēdi ninna jarigina viṣayamā, ī rōju jarigina viṣayamā, rēpu jaragabōyē viṣayamā anēdi spaṣṭamgā unḍāli.
కాని ఏదైనా విషయం చెప్పినప్పుడు మనం చెప్పేది నిన్న జరిగిన విషయమా, ఈ రోజు జరిగిన విషయమా, రేపు జరగబోయే విషయమా అనేది స్పష్టంగా ఉండాలి.
Whatever we say, it should be very specific whether we are indicating the present action, or a past action or a future action.

alā unḍālantē ē kālam gurinci cebutunnāmō teliyāli.
అలా ఉండాలంటే ఏ కాలం గురించి చెబుతున్నామో తెలియాలి.
For this, we should know the tense of the verb we are writing about.

nēnu ninna uttaram rāśānu.
నేను నిన్న ఉత్తరం రాశాను.
I wrote a letter yesterday.

ī vākyam jarigipōina viṣayam gurinci teliyacēstundi. dīnini bhūtakālam anṭāmu.
ఈ వాక్యం జరిగిపోయిన విషయం గురించి తెలియచేస్తుంది. దీనిని భూతకాలం అంటాము.
This sentence describes a past action.

bhūtakālam anagā jarigipōyindi.
భూతకాలం అనగా జరిగిపోయింది.
Time that is past is called **bhūtakālam** (Past Tense).

nēnu uttaram rāstunnānu
నేను ఉత్తరం రాస్తున్నాను.
I am writing a letter.

ī vākyam ippuḍu jarugutunna viṣayam gurinci teliyacēstundi. dīnini vartamāna kālam anṭāmu.
ఈ వాక్యం ఇప్పుడు జరుగుతున్న విషయం గురించి తెలియచేస్తుంది. దీనిని వర్తమాన కాలం అంటాము.
This sentence mentions a present act. This is known as simple present tense.

vartamāna kālam anagā jarugutunnadi.

వర్తమాన కాలం అనగా జరుగుతున్నది.

Time now is called the vartamānakālam (Present Tense).

nēnu rēpu uttaram rāstānu.

నేను రేపు ఉత్తరం రాస్తాను

I will write a letter tomorrow.

ī vākyam jaragabōyē dānini gurinci teliyacēstundi. dīnini bhavisyat kālam anṭām.

ఈ వాక్యం జరగబోయే దానిని గురించి తెలియచేస్తుంది. దీనిని భవిష్యత్ కాలం అంటాం.

This sentence talks of a future act. 'Time to come' is future tense.

sāmānyamgā telugulō kriyalu vākyāniki civaragā vastāyi. intavarakū, linga bhēdālalōnū, vacana bhēdālalōnū kriyā śabdālu māraḍam gurinci telusukunnām. kālam mārinappuḍu kūḍā kriyāśabdam mārutundi. ī kindi vākyālu pariśīliddām.

సామాన్యంగా తెలుగులో క్రియలు వాక్యానికి చివరగా వస్తాయి. ఇంతవరకూ లింగ భేదాలలోనూ, వచన భేదాలలోనూ క్రియా శబ్దాలు మారడం గురించి తెలుసుకున్నాం. కాలం మారినప్పుడు కూడా క్రియాశబ్దం మారుతుంది. ఈ కింది వాక్యాలు పరిశీలిద్దాం.

In Telugu sentences, verbs usually come towards the end of the sentence. We have so far learnt that verbs change depending on the changes in gender and number. When there is a change of tense, the verb also changes. Let us study some sentences:

sīta ninna vaccindi.

సీత నిన్న వచ్చింది.

Sīta came yesterday.

rāmuḍu ninna vaccāḍu.

రాముడు నిన్న వచ్చాడు.

Rāmuḍu came yesterday.

sīta ippuḍu vastundi.

సీత ఇప్పుడు వస్తుంది.

Sīta comes now.

rāmuḍu ippuḍu vastunnāḍu.

రాముడు ఇప్పుడు వస్తున్నాడు

Rāmuḍu comes now.

sīta rēpu vastundi.

సీత రేపు వస్తుంది.

Sīta will come tomorrow.

rāmuḍu rēpu vastāḍu.

రాముడు రేపు వస్తాడు.

Rāmuḍu will come tomorrow.

rāmuḍu ninna vaccāḍu. anagā bhūtakālānni sūcincē 'ninna' annappuḍu kriyāśabdam vaccāḍu annāmu. rēpu vastāḍu bhaviṣyat kālānni sūcincē 'rēpu' annappuḍu kriyāśabdam vastāḍu ani mārindi. sīta strīlingam kanuka vaccindi, vastundi annāmu. rāmuḍu pumlingam kanuka vaccāḍu, vastāḍu annāmu.

రాముడు నిన్న వచ్చాడు. అనగా భూతకాలాన్ని సూచించే 'నిన్న' అన్నప్పుడు క్రియాశబ్దం వచ్చాడు అన్నాము. రేపు వస్తాడు. భవిష్యత్ కాలాన్ని సూచించే 'రేపు' అన్నప్పుడు క్రియాశబ్దం వస్తాడు అని మారింది. సీత స్త్రీలింగం కనుక వచ్చింది, వస్తుంది అన్నాము. రాముడు పుంలింగం కనుక వచ్చాడు, వస్తాడు అన్నాము.

Rāmuḍu came yesterday. Here, the word **ninna** (yesterday) indicates **bhūtakālam** (past tense). Hence the verb **vaccāḍu** (came). When we use the word 'rēpu' (tomorrow), it indicates **bhaviṣyatkālam** (future tense). Hence the verb **vastāḍu** (will come). 'Sīta' being feminine gender, the verb in the past tense is **vacindi**; and in the future tense the verb will be **vastundi**. So also, Rāmuḍu being masculine gender, the verb in the past tense is **vaccāḍu,** and in the future tense **vastāḍu**.

mukyamaina ī mūḍu kālālu telusukuni māṭlāḍāli. lēkapōtē mī māṭalaku artham unḍadu.

ముఖ్యమైన ఈ మూడు కాలాలు తెలుసుకుని మాట్లాడాలి. లేకపోతే మీ మాటలకు అర్థం ఉండదు.

When we talk we must be mindful of these three tenses. Otherwise, what we talk will not make sense.

ī mūḍu kālālu kāka jarugutū vunna kālam marokaṭi undi. dānini inglīṣulō kanṭinyūvas tens anṭāru. mūḍu kālāllōnu āyā samayālalō jarugutunna panini gurinci adi teliyacēstundi.

ఈ మూడు కాలాలు కాక జరుగుతూ వున్న కాలం మరొకటి ఉంది. దానిని ఇంగ్లీషులో కంటిన్యూవస్ టెన్స్ అంటారు. మూడు కాలాల్లోను ఆయా సమయాలలో జరుగుతున్న పనిని గురించి అది తెలియచేస్తుంది.

In addition to these three tenses, there is another one called Continuous Tense. The **vartamānakālam** (Present Continuous Tense) describes an action taking place. And so the action is incomplete. So is the case with Past Continuous Tense and Future Continuous Tense.

jarugutū unna kālam.

జరుగుతూ ఉన్న కాలం.

Continuous tense:

rādha ninna pustakam caduvutū unḍindi.
రాధ నిన్న పుస్తకం చదువుతూ ఉండింది.
Rādha was reading the book yesterday.

rādha rēpu pustakam caduvutū unṭundi.
రాధ రేపు పుస్తకం చదువుతూ ఉంటుంది.
Rādha will be reading the book tomorrow.

rādha pustakam caduvutū undi.
రాధ పుస్తకం చదువుతూ ఉంది.
Rādha is reading the book.

rādha ninna pūlu testū unḍindi. testū unḍindi anē kriya bhūtakālamlō jarugutū unnadānni teliyacēstundi.
రాధ నిన్న పూలు తెస్తూ ఉండింది. తెస్తూ ఉండింది అనే క్రియ భూతకాలంలో జరుగుతూ ఉన్నదాన్ని తెలియచేస్తుంది.
Rādha was bringing flowers yesterday. (The verb — was bringing — is in the Past Continuous tense — a continuing work in **bhūtakālam**).


rāju bommalu vēstū unnāḍu. anagā prastutam bommalu vēstū unnāḍu. kābaṭṭi ī vākyam vartamāna kālamlō pani jarugutunnaṭlugā teliyacēstundi.
రాజు బొమ్మలు వేస్తూ ఉన్నాడు. అనగా ప్రస్తుతం బొమ్మలు వేస్తూ ఉన్నాడు. కాబట్టి ఈ వాక్యం వర్తమాన కాలంలో పని జరుగుతున్నట్లుగా తెలియచేస్తుంది.
Rāju is drawing pictures. (The verb is in the Present Continuous Tense — a continuing work in **vartamānakālam – the 'Present tense'**.)

rāju rēpu bommalu vēstū unṭāḍu. ikkaḍa kriya bhaviṣyat kālamlō jarugutū unḍē viṣayam teliyacēstundi.
రాజు రేపు బొమ్మలు వేస్తూ ఉంటాడు. ఇక్కడ క్రియ భవిష్యత్ కాలంలో జరుగుతూ ఉండే విషయం తెలియచేస్తుంది.
Rāju will be drawing pictures tomorrow. (The verb, here, is in the Future Continuous Tense) — a continuous tense in the **bhaviṣyatkālam.**

rāmu ninna banti āḍutū unnāḍu.
రాము నిన్న బంతి ఆడుతూ ఉన్నాడు.
Rāmu was playing with a ball yesterday.
(The verb is in the Past Continuous tense — a continuing work in bhūtakālam.)

ramaṇi pūlu testū undi.
రమణి పూలు తెస్తూ ఉంది.
Ramaṇi is bringing flowers.

rāju rēpu pūlu testū unṭāḍu.
రాజు రేపు పూలు తెస్తూ ఉంటాడు.
Rāju will be bringing flowers tomorrow.



sīta pāṭa pāḍutū unnadi.
సీత పాట పాడుతూ ఉన్నది.
Sīta is singing a song.
(The verb is in the Present Continuous tense — a continuing work in vartamānakālam.)

ā samayāniki rāju laibrarīki veḷtū unnāḍu.
ఆ సమయానికి రాజు లైబ్రరీకి వెళ్తూ ఉన్నాడు.
Rāju was going to the library at that time.

ramaṇi pūlu testū unṭundi.
రమణి పూలు తెస్తూ ఉంటుంది.
Ramaṇi will be bringing flowers.

rādha ninna pūlu teccindi.
రాధ నిన్న పూలు తెచ్చింది.
Rādha brought flowers yesterday.

ramaṇi rōjū pūlu testundi.
రమణి రోజూ పూలు తెస్తుంది.
Ramaṇi brings flowers daily.

pāpa ninna ūyala ūgutū unḍindi.
పాప నిన్న ఊయల ఊగుతూ ఉండింది.
The baby was swinging yesterday.

pāpa ūyala ūgutū unnadi.
పాప ఊయల ఊగుతూ ఉన్నది.
The baby is swinging.

pāpa rēpu ūyala ūgutū unṭundi.
పాప రేపు ఊయల ఊగుతూ ఉంటుంది.
The baby will be swinging tomorrow.

rāju rēpu pūlu testāḍu.
రాజు రేపు పూలు తెస్తాడు.
Rāju will bring flowers tomorrow.

rādha pūlu kōyaḍāniki veḷtū unṭundi.
రాధ పూలు కోయడానికి వెళ్తూ ఉంటుంది.
Rādha will be going to pluck flowers.

rēpu sāyantram sīta ēlūru veḷtū unṭundi.
రేపు సాయంత్రం సీత ఏలూరు వెళ్తూ ఉంటుంది.
Sīta will be going to Ēlūru tomorrow evening.

* * *

telugulō mukhyamgā bhūtakālam, vartamānakālam, bhaviṣyatkālālanu anusarinci kriyāśabdam mārutundi.
తెలుగులో ముఖ్యంగా భూతకాలం, వర్తమానకాలం, భవిష్యత్‌కాలాలను అనుసరించి క్రియాశబ్దం మారుతుంది.
When the tenses are changed, the verb also changes.

ippuḍu alānṭi mārpunu ī kindi vākyāla dwārā gamaniddām.
ఇప్పుడు అలాంటి మార్పును ఈ కింది వాక్యాల ద్వారా గమనిద్దాం.
Shall we look at some more sentences to know such changes?

bhūtakālam భూతకాలం Past tense	vartamānakālam వర్తమానకాలం Present tense	bhaviṣyatkālam భవిష్యత్ కాలం Future tense
ranganna bajāru veḷḷāḍu రంగన్న బజారు వెళ్ళాడు. Ranganna went to the market.	ranganna bajāru veḷtunnāḍu రంగన్న బజారు వెళ్తున్నాడు. Ranganna goes to the market.	ranganna rēpu bajāru veḷtāḍu. రంగన్న రేపు బజారు వెళ్తాడు. Ranganna will go to the market tomorrow.
mērī baḍiki veḷḷindi. మేరీ బడికి వెళ్ళింది. Mary went to school.	mērī baḍiki veḷtunnadi. మేరీ బడికి వెళ్తున్నది. Mary goes to school.	mērī ellunḍi baḍiki veḷtundi. మేరీ ఎల్లుండి బడికి వెళ్తుంది. Mary will go to school the day after tomorrow.
rahīm panḍlu teccāḍu. రహీం పండ్లు తెచ్చాడు. Rahīm brought fruits.	rahīm panḍlu testunnāḍu. రహీం పండ్లు తెస్తున్నాడు. Rahim brings fruits.	rahīm sāyantram panḍlu testāḍu. రహీం సాయంత్రం పండ్లు తెస్తాడు. Rahīm will bring fruits in the evening.



karuṇa pāṭa pāḍindi.	karuṇa pāḍutunnadi.	karuṇa rēpu pāṭa pāḍutundi.
కరుణ పాట పాడింది.	కరుణ పాడుతున్నది.	కరుణ రేపు పాట పాడుతుంది.
Karuṇa sang a song.	Karuṇa sings a song.	Karuṇa will sing a song tomorrow.
amala ninna vaccindi.	amala vastunnadi.	amala rēpu vastundi.
అమల నిన్న వచ్చింది.	అమల వస్తున్నది.	అమల రేపు వస్తుంది.
Amala came yesterday.	Amala comes.	Amala will come tomorrow.

konni kālamtō nimittam lēkuṇḍa eppuḍū jarigēvi unṭāyi. avi nirantara kriyalu. vāṭini inglīṣulō yūnivarsal trūts anṭāru.

కొన్ని కాలంతో నిమిత్తం లేకుండా ఎప్పుడూ జరిగేవి ఉంటాయి. అవి నిరంతర క్రియలు. వాటిని ఇంగ్లీషులో యూనివర్సల్ ట్రూత్స్ అంటారు.

There are some universal truths, true at any time and for all times:

vantena kinda nunci nadi pravahistundi.
వంతెన కింద నుంచి నది ప్రవహిస్తుంది.
The river flows under the bridge.

vēsavilō mallelu pūstāyi.
వేసవిలో మల్లెలు పూస్తాయి.
Jasmines bloom in summer.

sūryuḍu tūrpuna udayincunu.
సూర్యుడు తూర్పున ఉదయించును.
The sun rises in the east.

vennela callagā unḍunu.
వెన్నెల చల్లగా ఉండును.
The moonlight is cool.

kinda iccina vākyālu ē kālāniki sambandincinavō gurtincaṇḍi.

కింద ఇచ్చిన వాక్యాలు ఏ కాలానికి సంబంధించినవో గుర్తించండి.

Name the tenses of the following sentences:

sīta ā pustakam cadivindi.

1. సీత ఆ పుస్తకం చదివింది.

Sīta read that book.

rādha pāḍutunnadi.

2. రాధ పాడుతున్నది.

Rādha sings.

mērī baḍiki veḷtū unḍindi.

3. మేరీ బడికి వెళ్తూ ఉండింది.

Mary was going to school.

mēmu rēpu pustaka pradarśanaku veḷtāmu.

4. మేము రేపు పుస్తక ప్రదర్శనకు వెళ్తాము.

We will go to the book exhibition tomorrow.

nēnu rēpu ī samayāniki mā ūriki veḷtū unṭānu.

5 నేను రేపు ఈ సమయానికి మా ఊరికి వెళ్తూ ఉంటాను.

By this time tomorrow, I will be going to our village.

āme, monna mā inṭiki vaccindi.

6. ఆమె, మొన్న మా ఇంటికి వచ్చింది.

She came to our house the day before yesterday.

āme vaccēsariki nēnu caduvukunṭū unṭini.

7. ఆమె వచ్చేసరికి, నేను చదువుకుంటూ ఉంటిని.

By the time she came, I was reading.

bhūmi sūryuḍu cuṭṭū tirugutundi.

8. భూమి సూర్యుడు చుట్టూ తిరుగుతుంది.

The earth goes round the sun.

abrahām pōyina samvatsaram nāku uttaram rāśāḍu.

9. అబ్రహాం పోయిన సంవత్సరం నాకు ఉత్తరం రాశాడు.

Abraham wrote me a letter last year.

āyēṣā renḍu samvatsarāla kritam kālēji caduvu pūrti cēsindi.

10. ఆయేషా రెండు సంవత్సరాల క్రితం కాలేజి చదువు పూర్తి చేసింది.

Āyēṣā completed her collegiate studies two years back.

inkō samvatsarāniki hari injanīring pūrtavutundi.

11. ఇంకో సంవత్సరానికి హరి ఇంజనీరింగ్ పూర్తవుతుంది.

Hari's engineering will be completed in a year's time.

javābulu జవాబులు Answers

pāḍutū unnadi jarugutū unna vartamānakālam

1. పాడుతూ ఉన్నది. జరుగుతూ ఉన్న వర్తమానకాలం

is singing — present continuous tense.

cadivindi bhūtakālam.

2. చదివింది భూతకాలం

read — past tense.

pāḍutunnadi vartamānakālam.

3. పాడుతున్నది. వర్తమానకాలం.

sings –simple present tense.

veḷtū unḍindi jarugutū unna bhūtakālam

4. వెళ్తూ ఉండింది. జరుగుతూ ఉన్న భూతకాలం

was going — past continuous tense.

veḷtāmu bhaviṣyatkālam

5. వెళ్తాము. భవిష్యత్కాలం

will go — future tense.

veḷtū unṭānu. jarugutū unḍē bhaviṣyatkālam

6. వెళ్తూ ఉంటాను. జరుగుతూ ఉండే భవిష్యత్కాలం

will be going — future continuous tense.

vaccindi. bhūtakālam

7. వచ్చింది. భూతకాలం.

came — simple past tense.

chaduvukuntū untini. jarugutū unna bhūtakālam

8. చదువుకుంటూ ఉంటిని. జరుగుతూ ఉన్న భూతకాలం

was reading — past continuous tense.

tirugutundi. nirantaram jarigēdi

9. తిరుగుతుంది. నిరంతరం జరిగేది

goes round — ever happening action. (This simple present tense is also used to express some general fact or eternal truth.)

rāśāḍu. bhūtakālam

10. రాశాడు. భూతకాలం

wrote – past tense.

pūrticēsindi. bhūtakālam

11. పూర్తి చేసింది. భూతకాలం

completed – past tense.

pūrtavutundi. bhaviṣyatkālam

12. పూర్తవుతుంది. భవిష్యత్కాలం

will be completed — future tense.

pāṭham-9 - పాఠం-9 - Lesson-9

ī pāṭhamlō manam avyayālu anē padāla gurinci telusukundām. reṇḍu padāla madya nunna sambandānni ī avyayālu teliyacēstāyi. linga, vacana, kāla bhēdālanu baṭṭi avyayālu māravu. vīṭini vibhaktyarthaka padālani kūḍā anṭāru. ī padālanu inglīṣulō pripōjiṣans anṭāru.

ఈ పాఠంలో మనం అవ్యయాలు అనే పదాల గురించి తెలుసుకుందాం. రెండు పదాల మధ్య నున్న సంబంధాన్ని ఈ అవ్యయాలు తెలియచేస్తాయి. లింగ, వచన, కాల భేదాలను బట్టి అవ్యయాలు మారవు. వీటిని విభక్త్యర్థక పదాలని కూడా అంటారు. ఈ పదాలను ఇంగ్లీషులో ప్రిపోజిషన్స్ అంటారు.

In this lesson let us learn about 'avyayālu' which means indeclinable words — words not liable to change. They are immutable, eternal. In English they are called prepositions. They are used to show the relationship of a word to other words in a sentence. They are also called '*vibhaktyardhaka* padamulu' in Telugu.

udāharaṇalu : ఉదాహరణలు : examples:

ā ceṭṭukomma mīda cilaka unnadi.
ఆ చెట్టుకొమ్మ మీద చిలక ఉన్నది.
There is a parrot on a branch of the tree.

balla kinda pensilu paḍindi.
బల్ల కింద పెన్సిలు పడింది.
The pencil has fallen under the table.

"balla", "pensilu" reṇḍu padālu. pensilu balla<u>kinda</u> paḍindi ani ceppaḍam valana adi oka ardhavantamaina vākyam ayindi.

"బల్ల", "పెన్సిలు" రెండు పదాలు. పెన్సిలు బల్ల<u>కింద</u> పడింది అని చెప్పడం వలన అది ఒక అర్థవంతమైన వాక్యం అయింది.

"Table" and "pencil" are two words. When we say, 'The pencil has fallen <u>under</u> the table,' it is a complete and meaningful sentence.

rāmuki, rājukī madhya śyām unnāḍu.
రాముకి రాజుకీ మధ్య శ్యామ్ ఉన్నాడు.
Śhyām is in between Rāmu and Rāju.

rādhanu ṭīki pilicānu,<u>ayinā</u> rālēdu.
రాధను టీకి పిలిచాను, <u>అయినా</u> రాలేదు.

I invited Rādha for tea; but she did not turn up.

kruṣṇa kōsamē cūstunnā, <u>kāni</u> rālēdu.
కృష్ణ కోసమే చూస్తున్నా, <u>కాని</u> రాలేదు.
Kriṣṇa has not come yet; I am waiting for him.

samuccayālu
సముచ్చయాలు
Conjunctions

telugu bhāṣalō samuccayālu renḍu padālanu gāni, renḍu vākyālanu gāni kaluputāyi. samuccayālanu inglīṣulō kanjenkshans anṭāru. samāna dharmam kala vākyālanē ivi kaluputāyi.
తెలుగు భాషలో సముచ్చయాలు రెండు పదాలను గాని, రెండు వాక్యాలను గాని కలుపుతాయి. సముచ్చయాలను ఇంగ్లీషులో కన్‌జంక్షన్స్ అంటారు. సమాన ధర్మం కల వాక్యాలనే ఇవి కలుపుతాయి.
Samuccayālu (Conjunctions) in the Telugu language connect words with words as well as sentences with sentences. *(However, the words connected must be of the same grammatical part of speech and of the same grammatical construction.)*

kamala mariyu sīta akka celleḷḷu anē vākyamlō sītakū, kamalakū unna sambandham 'mariyu' anē samuccayam teliyacēstundi.
కమల మరియు సీత అక్క చెల్లెళ్ళు అనే వాక్యంలో సీతకూ, కమలకూ ఉన్న సంబంధం 'మరియు' అనే సముచ్చయం తెలియచేస్తుంది.
Kamala and Sīta are sisters. Here the conjunction 'and' connects two nouns showing their relationship.

rāmu cadavagalaḍu, mariyu rāyagalaḍu
రాము చదవగలడు, మరియు రాయగలడు.
Rāmu can read, and write as well.

nāku oka kalam ayinā pensil ayinā ivvanḍi. anē vākyamlō kalamu, pensil renḍu vastuvulalō ēdō okaṭi kāvāli ani ardham, ayinā anē padam valla vaccindi.
నాకు ఒక కలం అయినా పెన్సిల్ అయినా ఇవ్వండి. అనే వాక్యంలో కలము, పెన్సిల్ రెండు వస్తువులలో ఏదో ఒకటి కావాలి అని అర్థం, 'అయినా' అనే పదం వల్ల వచ్చింది.
Give me either a pen or a pencil.
In this sentence, a choice is expressed. "Either or" is an alternative conjunction denoting either a pen or a pencil.

ikkaḍa kalamu lēka pensil ani kūḍā anavaccu.
ఇక్కడ కలము లేక పెన్సిల్ అని కూడా అనవచ్చు.
In this sentence we can use only 'or' to convey the meaning. 'Give me a pen or a pencil.'

ikkaḍa "ayinā", "lēka" anē padālu ēmi teliyacēstunnavi? nāku pennu kāni pensilu kāni kāvālani. ī vidhamgā renḍu padālanu gāni, vākyālanu gāni kalipē padālu samuccayālu.
ఇక్కడ "అయినా", "లేక" అనే పదాలు ఏమి తెలియచేస్తున్నవి? నాకు పెన్ను కాని పెన్సిలు కాని కావాలని. ఈ విధంగా రెండు పదాలను గాని, వాక్యాలను గాని కలిపే పదాలు సముచ్చయాలు.
In these sentences, what do the words "either or" and 'or' indicate? 'I want a pen or a pencil.' Conjunctions therefore connect words with words as well as sentences with sentences.

mariyu, kāni, anduvalana, vale, varaku, ayinappaṭikī vanṭi padālu samuccayālu.
మరియు, కాని, అందువలన, వలె, వరకు, అయినప్పటికీ-వంటి పదాలు సముచ్చయాలు.
Some other conjunctions are: and, but, therefore, like, too, till, however, as well as, further, neither-nor, either or, moreover.

ī kindi vākyālalō samuccayālanu gurtincanḍi.
ఈ కింది వాక్యాలలో సముచ్చయాలను గుర్తించండి
Point out the conjunctions (samuccayālu) in the following:

gōpi mancivāḍu mariyu telivainavāḍu.
1. గోపి మంచివాడు మరియు తెలివైనవాడు.
Gōpi is a good boy and intelligent as well.

rāju bāgā caduvutāḍu kāni allari cēstāḍu.
2. రాజు బాగా చదవుతాడు కాని అల్లరి చేస్తాడు.
Rāju reads well, but plays mischief.

nā pani pūrti ayēvarakū unḍu, lēkapōtē veḷḷu.
3. నా పని పూర్తి అయేవరకూ ఉండు, లేకపోతే వెళ్ళు.
Wait till I complete my work, or else you can go.

ataḍu pēdavāḍu ayinā nijāyitī paruḍu.
4. అతడు పేదవాడు అయినా నిజాయితీ పరుడు.
Though poor, he is honest.

ninna sāyantram vāna vaccindi andukani mā akka rālēdu.
5. నిన్న సాయంత్రం వాన వచ్చింది అందుకని మా అక్క రాలేదు.
It rained last evening; so my sister did not come.

javābulu జవాబులు Answers

mariyu	kāni	lēkapōtē
1. మరియు	2. కాని	3. లేకపోతే
and	but	or else
ayinā	andukani	
4. అయినా	5. అందుకని (జరిగిన పనికి కారణం)	
though	so (reason for an action)	

pāṭham-10 - పాఠం-10 - Lesson-10

inglīṣulō kēslu unnaṭlugānē telugulō vibhaktulu vunnāyi. manam ī pāṭhamlō vāṭini gurinci telusukundām.

ఇంగ్లీషులో కేస్‌లు ఉన్నట్లుగానే తెలుగులో విభక్తులు వున్నాయి. మనం ఈ పాఠంలో వాటిని గురించి తెలుసుకుందాం.

Just as there are cases in the English language, there are *vibhaktulu* in the Telugu language. Let us learn about these *vibhaktulu* (cases) in this lesson.

vākyamlō padāla madhya gala sambandhānni teliyacēsēvi vibhaktulu.

వాక్యంలో పదాల మధ్య గల సంబంధాన్ని తెలియచేసేవి విభక్తులు.

Vibhakti indicates relationship between the words in a sentence.

rāmuḍu kukkanu koṭṭenu anē vākyamlō karta ēdi? karta rāmuḍu. rāmuḍu ēmi cēśāḍu? koṭṭāḍu. anagā koṭṭaḍam kriya. evarini? kukkanu. kukka karma.

రాముడు కుక్కను కొట్టెను అనే వాక్యంలో కర్త ఏది? కర్త రాముడు. రాముడు ఏమి చేశాడు? కొట్టాడు. అనగా కొట్టడం క్రియ. ఎవరిని? కుక్కను. కుక్క కర్మ.

"Rāmuḍu beat the dog." What is the subject in this sentence? Rāmuḍu is the subject. What did Rāmuḍu do? He beat. (Beating is an action. So it is the verb.) Whom did he beat? He beat the dog. So, dog is the object.

rāmuḍu, kukka ivi renḍū nāmavācakālē. koṭṭuṭa anēdi kriya.

రాముడు, కుక్క ఇవి రెండూ నామవాచకాలే. కొట్టుట అనేది క్రియ.

"Rāmuḍu" and "dog" are nouns."Beat" is the verb.

kukka śabdāniki 'nu' anē vibhakti cēraḍam valana adi rāmuḍu kukkanu koṭṭenu. anē ardhavantamaina vākyamgā mārindi. anagā karta cēsē panini teliyacēstunnadi.

కుక్క శబ్దానికి 'ను' అనే విభక్తి చేరడం వలన అది 'రాముడు కుక్కను కొట్టెను' అనే అర్థవంతమైన వాక్యంగా మారింది. అనగా కర్త చేసే పనిని తెలియచేస్తున్నది.

Adding 'nu' to the word dog made it a meaningful sentence. In other words, that case-ending 'nu' makes the work of the subject very clear.

inkō udāharaṇa cūddām.

ఇంకో ఉదాహరణ చూద్దాం.

Let us see another example:

idi sīta kalamu.

ఇది సీత కలము.

This is Sīta's pen.

anṭē adi sīta yokka kalamu.

ikkaḍa sītaku kalāniki unna sambandhamēmiṭi? 'yokka' anē padam sīta hakkunu teliyacēstunnadi.

అంటే అది సీత యొక్క కలము.

ఇక్కడ సీతకు కలానికి ఉన్న సంబంధమేమిటి? 'యొక్క' అనే పదం సీత హక్కును తెలియచేస్తున్నది.

It means, this pen belongs to Sīta. Here, what is the relation between Sīta and pen? It is Sīta's pen. Sīta possesses it. She has a right over the pen.

maroka vākyam

మరొక వాక్యం

Let us consider another sentence:

sīta rādha koraku panḍlu teccindi.

సీత రాధ కొరకు పండ్లు తెచ్చింది.

Sīta brought fruits for Rādha.

sīta panḍlu teccindi. evari <u>koraku?</u> rādha <u>koraku</u>.

sīta cēsina kriya, panḍlu tēvaḍam. evarikoraku rādha <u>koraku</u>.

ikkaḍa <u>koraku</u> anēdi vibhakti.

సీత పండ్లు తెచ్చింది. ఎవరి <u>కొరకు?</u> రాధ <u>కొరకు.</u>

సీత చేసిన క్రియ, పండ్లు తేవడం. ఎవరికొరకు రాధ <u>కొరకు</u> .

ఇక్కడ <u>కొరకు</u> అనేది <u>విభక్తి</u>.

Sīta brought fruits.

For whom?

For Rādha.

What did Sīta do? She 'brought' fruits. That was her action — kriya (verb).

For whom? For Rādha. The fourth case-ending 'for' (koraku) is used to indicate syntactic relation between Sīta, Rādha and fruits.

ī vidhamgā, oka vākyamlō karta, karma, kriyalaku gala sambandhānni avi cēsē panulanu, cēsina vidhānānni vivarangā ceppaḍāniki vibhaktulu upayōgapaḍatāyi. telugulō ēḍu mukhyamaina vibhaktulu. okarini pilavaḍāniki upayōgincēdi sambōdhanā vibhakti. ivannī okaṭi renḍu aksharāla, padāla cērikatō vākyāniki vērvēru arthālanu istāyi. ī kindi vibhaktulu cūḍanḍi.

ఈ విధంగా ఒక వాక్యంలో కర్త, కర్మ, క్రియలకు గల సంబంధాన్ని అవి చేసే పనులను, చేసిన విధానాన్ని వివరంగా చెప్పడానికి విభక్తులు ఉపయోగపడతాయి. తెలుగులో ఏడు ముఖ్యమైన విభక్తులు. ఒకరిని పిలవడానికి ఉపయోగించేది సంబోధనా విభక్తి. ఇవన్నీ ఒకటి రెండు అక్షరాల, పదాల చేరికతో వాక్యానికి వేర్వేరు అర్థాలను ఇస్తాయి. ఈ కింది విభక్తులు చూడండి.

Vibhaktulu (cases) are therefore used to show the syntactic relation between the subject, object and verb, and to explain clearly the work they do and how they do it. In the Telugu language, *vibhaktulu* are of seven kinds. Various case-forms are expressed with the aid of various prepositions or case-endings. Examine the following *vibhaktulu* (cases): There is another case form to address others. It is known as vocative case or Nominative case of address.

prathamā vibhakti	**ḍu, mu, vu, lu**
ప్రథమా విభక్తి	**డు,ము,వు,లు**
nominative case	**ḍu, mu, vu, lu.**

'ḍu' pumlinga śabdālaku vastundi.
udā : rāmuḍu, krusṇuḍu,
'డు' పుంలింగ శబ్దాలకు వస్తుంది.
ఉదా : రాముడు, కృష్ణుడు.
The first case-ending **ḍu** is applicable to masculine nouns.
Eg: Rāmu**ḍu**, Kriṣṇu**ḍu.**

'mu' napumsakalingālaku vastundi.
udā : daivamu, vanamu, vrukshamu
'ము' నపుంసకలింగాలకు వస్తుంది.
ఉదా : దైవము, వనము, వృక్షము
mu is applicable to nouns of neuter gender.
Eg: deity, forest, a tree.

'vu' ukārānta śabdālaku, “gō” śabdāniki vastundi.
udā :jantuvu, taruvu, madhuvu, gōvu
‘వు’ ఉకారాంత శబ్దాలకు, “గో” శబ్దానికి వస్తుంది.
ఉదా : జంతువు, తరువు, మధువు, గోవు
‘Vu’ is applicable to words ending with ‘U’ sound and to the word ‘go’ (cow).
Eg: animal, tree, honey, cow.

'lu' bahuvacanamlo vastundi.
udā : strīlu, gōvulu
‘లు’ బహువచనంలో వస్తుంది.
ఉదా : స్త్రీలు, గోవులు
lu is aplicable to plural forms.
Eg: ‘strīlu’ (women), ‘govulu’ (cows).

ataḍu rāmuḍu
అతడు రాముడు
He is Rāmuḍu.

pūlu vikaśincāyi.
పూలు వికశించాయి.
The flowers have bloomed.

āvu sādhu jantuvu.
ఆవు సాధు జంతువు.
Cow is a domestic animal.

ā vanamu andamugā unnadi.
ఆ వనము అందముగా ఉన్నది.
That garden is beautiful.

paina cadivina ‘rāmuḍu’, ‘vanamu’, ‘jantuvu’ anē padālalō vāḍina ḍu, mu, vu, lu prathamā vibhakti.
పైన చదివిన ‘రాముడు’, ‘వనము’, ‘జంతువు’ అనే పదాలలో వాడిన డు, ము, వు, లు ప్రథమా విభక్తి.
In the above sentences, Rāmuḍu, ‘vanamu’, jantuvu — **ḍu, mu, vu,** are the first case (***prathamā vibhakti*** or Nominative Case) endings.

* * *

dwitīyā vibhakti ni, nu, la, gūrci, gurinci
ద్వితీయా విభక్తి ని, ను, ల, గూర్చి, గురించి
accusative case ni, nu, la, gūrchi, gurinchi.

karmaku sambandhinci dwitīyā vibhakti vastundi. kriya yokka phalānni evaru anubhavistārō, vāru karma
కర్మకు సంబంధించి ద్వితీయా విభక్తి వస్తుంది. క్రియ యొక్క ఫలాన్ని ఎవరు అనుభవిస్తారో, వారు కర్మ.
The case that relates to the object in a sentence is called Accusative or Objective Case (dwitīyā vibhakti or second case in the order). A noun or noun equivalent is in the Accusative or Objective Case when it is used as the direct object of a transitive verb.

sītanu pilicānu.
సీతను పిలిచాను.
I called Sīta.
ikkaḍa pilavaḍam kriya. evarini pilicānu? sītanu. sīta karma. 'nu' anē dwitīyā vibhakti sītanu cērindi.
ఇక్కడ పిలవడం క్రియ. ఎవరిని పిలిచాను? సీతను. సీత కర్మ. 'ను' అనే ద్వితీయా విభక్తి సీతను చేరింది.
Here, 'called' is the verb. Whom did I call? Sīta. (Sīta**nu**)
So, Sīta is the object. In Telugu, it is 'Sītanu". In the second case, the case-ending **nu** is added to the object 'Sīta.'

tallini mincina daivamu lēdu.
తల్లిని మించిన దైవము లేదు.
No deity is greater than mother.

rājuni rammanu.
రాజుని రమ్మను.
Ask Rāju to come.

atani gūrci nāku teliyadu.
అతని గూర్చి నాకు తెలియదు.
I do not know anything about him.

nī gurinci nāku telusu.
నీ గురించి నాకు తెలుసు.
I know about you.

* * *

trutīyā vibhakti cētan, cē(n), tōḍan, tō(n)
తృతీయా విభక్తి చేతన్, చే(న్), తోడన్, తో(న్)
instrumental case chētan, che, tōḍan, to.

kriya cēsē paniki evaru āśrayam avutārō vāru karta. trutīyā vibhakti kartaku cērutundi.
క్రియ చేసే పనికి ఎవరు ఆశ్రయం అవుతారో వారు కర్త. తృతీయా విభక్తి కర్తకు చేరుతుంది.
A noun or its equivalent about which something is said (predicated) in a sentence is called the subject. The third case (*trutīyā vibhakti*) relates to the subject.

pāpa cēta pustakam cadivincu.
పాప చేత పుస్తకం చదివించు.
Get the book read by the girl.

cadivincaḍam kriya-evari cēta? pāpacēta.
చదివించడం క్రియ-ఎవరి చేత? పాపచేత.
To make the baby read (chadivincu) is the verb.
By whom (evaricēta)?
By the girl (pāpacēta).
Other sentences can be similarly formed.

nītō nēnū vastānu.
నీతో నేనూ వస్తాను.
I will also come with you.

rājutō ramaṇi kūḍā vaccindi.
రాజుతో రమణి కూడా వచ్చింది.
Ramaṇi also came along with Rāju.

śāntam tōḍa saukyamu unṭundi.
శాంతం తోడ సౌఖ్యము ఉంటుంది.
Happiness exists along with peace.

* * *

caturthī vibhakti **koraku, kai**
చతుర్థీ విభక్తి **కొరకు, కై**
dative case **koraku, kai.**

evari nimittam kriya jarugutundō vāriki caturthī vibhakti vastundi.
ఎవరి నిమిత్తం క్రియ జరుగుతుందో వారికి చతుర్థీ విభక్తి వస్తుంది.
The case of nouns or pronouns and words in grammatical agreement with them, indicating an indirect object or recipient, is known as Dative Case (*caturthī vibhakti* — for, to).

ataḍu rāmuni koraku vaccāḍu.
అతడు రాముని కొరకు వచ్చాడు.
He came for Rāma.

ataḍu vaccāḍu.
అతడు వచ్చాడు.
He came.

enduku?
ఎందుకు?
Why?

rāmuni koraku.
రాముని కొరకు
For Rāmu.

nēnu rādhakai pūlu teccānu.
నేను రాధకై పూలు తెచ్చాను.
I have brought flowers for Rādha.

paramātmuḍu dharma rakshṇakai anēkasārlu avatarincāḍu.
పరమాత్ముడు ధర్మ రక్షణకై అనేకసార్లు అవతరించాడు.
God manifested Himself time and again on the earth to protect righteousness (Dharma).

* * *

pancamī vibhakti valana, kanṭe, paṭṭi
పంచమీ విభక్తి వలన, కంటె, పట్టి
ablative case valana, kanṭe, paṭṭi.

apāyamu, bhayamu, parājayam, pramādam, ālasyam modalainavi jariginappuḍu, avi enduku jarigāyō ā kāraṇam ceppaḍāniki pancamī vibhakti vastundi.
అపాయము, భయము, పరాజయం, ప్రమాదం, ఆలస్యం మొదలైనవి జరిగినప్పుడు, అవి ఎందుకు జరిగాయో ఆ కారణం చెప్పడానికి పంచమీ విభక్తి వస్తుంది.
The case of nouns or pronouns and words in grammatical agreement with them indicating an agent, instrument or location is Ablative Case (*pancamī vibhakti* — valana, kanṭe, paṭṭi — by, than, on account of). It indicates the cause of certain effect or result.

cōruni valana bhayamu kaligindi.
చోరుని వలన భయము కలిగింది.
Fear was caused by the thief.

ī pani nī valana ālasyam ayindi.
ఈ పని నీ వలన ఆలస్యం అయింది.
This work has been delayed on account of you.

hanumantuni valana sītamma jāḍa telisindi.
హనుమంతుని వలన సీతమ్మ జాడ తెలిసింది.
The whereabouts of Sītamma were made known by Hanumān.

rājuni baṭṭi ranga kūḍā vaccāḍu.
రాజుని బట్టి రంగ కూడా వచ్చాడు.
Ranga also came on account of Rāju.

vāsu kanṭe ramaṇa balavantuḍu.
వాసు కంటె రమణ బలవంతుడు.
Ramaṇa is stronger than Vāsu.

* * *

ṣaṣṭī vibhakti ki, ku, yokka, lō, lōpala
షష్ఠీ విభక్తి కి, కు, యొక్క, లో, లోపల
genitive case ki, ku, yokka, lō, lōpala.

sambandhānni teliyacēsēṭappuḍu ṣaṣṭī vibhakti vastundi.

సంబంధాన్ని తెలియచేసేటప్పుడు షష్ఠీ విభక్తి వస్తుంది.

The Genitive Case primarily expresses possession, and from that it has been extended to many kindred relations. This is the '*ṣaṣṭī vibhakti*' with sixth case-ending of 'ki, ku, yokka, lō, lōpala' — to. of, in, and 's.

idi ramaṇi(yokka) pennu.

ఇది రమణి(యొక్క) పెన్ను.

This is Ramaṇi's pen.

rājuki ī viṣayam teliyadu.

రాజుకి ఈ విషయం తెలియదు.

Rāju does not know about this matter.

ā viṣayam nāku telusu; nīku telusu.

ఆ విషయం నాకు తెలుసు; నీకు తెలుసు.

You and I know about it.

atani(yokka) guṇam andarikī telusu.

అతని (యొక్క) గుణం అందరికీ తెలుసు.

Everybody knows about his character.

lata illu ikkaḍaku daggarē.

లత ఇల్లు ఇక్కడకు దగ్గరే.

Lata's house is not far from here.

nī mansu lōpala ālōcana nīkē telusu.

నీ మనసు లోపల ఆలోచన నీకే తెలుసు.

Only you know what is in your mind.

vāsu illu ūripakka tōṭalō unnadi.

వాసు ఇల్లు ఊరిపక్క తోటలో ఉన్నది.

Vāsu's house is in the garden on the outskirts of the village.

vāḷḷu lōpala gadilō māṭlāḍukunṭunnāru.

వాళ్ళు లోపల గదిలో మాట్లాడుకుంటున్నారు.

They are talking in the room.

* * *

saptamī vibhakti andu, na.
సప్తమీ విభక్తి అందు, న,
locative case andu, na.

ādhārānni teliyacēseṭappuḍu saptamī vibhakti vastundi.
ఆధారాన్ని తెలియచేసేటప్పుడు సప్తమీ విభక్తి వస్తుంది.
The Locative Case (*saptamī vibhakti* — 'andu' , 'na') relates to nouns, pronouns, and adjectives, expressing location (a particular place or position in which a person or thing is.)

bhagavantuḍu endu cūsina andu kalaḍu.
భగవంతుడు ఎందు చూసిన అందు కలడు.
Wherever you look, there is God. (Or) God is everywhere.

amma yandu ōrpu ekkuva.
అమ్మ యందు ఓర్పు ఎక్కువ.
Mother has a lot of patience.

ā dārina dongala bhayam ekkuva.
ఆ దారిన దొంగల భయం ఎక్కువ.
There is a threat of robbers on that road.

jāma ceṭṭuna cālā kāyalu unnavi.
జామ చెట్టున చాలా కాయలు ఉన్నవి.
There are plenty of fruits on the guava tree.
(The guava tree has plenty of fruits.)

ākāśāna lekkalēnanni cukkalu unnavi.
ఆకాశాన లెక్కలేనన్ని చుక్కలు ఉన్నవి.
There are countless stars in the sky.

puṇyātmulu svargāna unṭāru.
పుణ్యాత్ములు స్వర్గాన ఉంటారు.
The virtuous men stay in the heaven.

ī cīkaṭina paḍi elā veḷtāvu?
ఈ చీకటిన పడి ఎలా వెళ్తావు?
How can you go in this darkness?

* * *

sambōdhanā prathamā vibhakti ō, ōyī

సంబోధనా ప్రథమా విభక్తి ఓ, ఓయీ

Vocative case or nominative case of address (sambōdhanā prathamā vibhakti): Ō, you, hi, hello, hey.

ī vibhakti-evarinainā pilavaḍāniki, anagā sambōdhincaḍāniki, upayōgistāmu.

ఈ విభక్తి-ఎవరినైనా పిలవడానికి, అనగా సంబోధించడానికి, ఉపయోగిస్తాము.

Nominative Case of Address or Vocative Case is used to address a person (sambōdhanā vibhakti)— ō, ōyī — hey, you, hi, hello.

puruṣuni "ōyī" ani, strīlanu "ō" anī sambōdhistāru.

పురుషుని "ఓయీ" అని, స్త్రీలను "ఓ" అనీ సంబోధిస్తారు.

Ōyi refers to man.

Ō is used to address a woman. It may imply closeness or contempt.

ō sītā! iṭu rā!

ఓ సీతా! ఇటు రా!

Hey Sīta! Come here.

ōyī! aṭu veḷḷaku!

ఓయీ! అటు వెళ్ళకు!

Hey, don't go that side!

ō kruṣṇā! nannu rakshincu!

ఓ కృష్ణా! నన్ను రక్షించు!

Ō Kriṣṇā! Come to my rescue.

pāṭham-11 - పాఠం-11 - Lesson-11

pūrti ardhānni iccē pada samudāyānni vākyam anṭāmu. dīnini inglīṣulō senṭence anṭāru.

పూర్తి అర్థాన్ని ఇచ్చే పద సముదాయాన్ని వాక్యం అంటాము. దీనిని ఇంగ్లీషులో సెంటెన్స్ అంటారు.

A sentence is a group of words making complete sense.

vākyālu mūḍu vidhālugā vibhajimpabaḍḍāyi

1. sāmānya vākyam
2. samyukta vākyam
3. samśliṣṭa vākyam

వాక్యాలు మూడు విధాలుగా విభజింపబడ్డాయి:

1. సామాన్య వాక్యం
2. సంయుక్త వాక్యం
3. సంశ్లిష్ట వాక్యం

Sentences are classified as follows:

1. Simple Sentence
2. Compound Sentence
3. Complex Sentence

sāmānya vākyam

సామాన్య వాక్యం

simple sentence.

sāmānya vākyamlō karta, karma, kriya anēvi pradhānamaina vākyāngālu.

సామాన్య వాక్యంలో కర్త, కర్మ, క్రియ అనేవి ప్రధానమైన వాక్యాంగాలు.

A simple sentence contains subject, object and verb **(karta, karma and kriya)** in that order.

udāharaṇalu : ఉదాహరణలు : examples:

kamala andangā unṭundi.
కమల అందంగా ఉంటుంది.
Kamala is beautiful.

vimala telivainadi.
విమల తెలివైనది.
Vimala is intelligent.

rāju bāgā caduvutāḍu.
రాజు బాగా చదువుతాడు.
Rāju studies well.

ramaṇi baḍiki veḷḷindi.
రమణి బడికి వెళ్ళింది.
Ramaṇi went to school.

samyukta vākyam

సంయుక్త వాక్యం

Compound sentence

renḍu lēka mūḍu sāmānya vākyālu kalasi okē vākyamgā māritē adi samyukta vākyamavutundi. alā kalapaḍāniki 'mariyu' lēka 'kāni' vanṭi samuccayālu sahāyapaḍatāyi.

రెండు లేక మూడు సామాన్య వాక్యాలు కలసి ఒకే వాక్యంగా మారితే అది సంయుక్త వాక్యమవుతుంది. అలా కలపడానికి 'మరియు' లేక 'కాని' వంటి సముచ్చయాలు సహాయపడతాయి.

A compound sentence consists of two or more simple sentences joined together by coordinating conjunctions 'but', 'and', etc.

sīta akka, kamala cellelu.

సీత అక్క, కమల చెల్లెలు.

Sīta is the elder sister, and Kamala is the younger sister.

sīta (mariyu) kamala akkācelleḻḻu.

సీత (మరియు) కమల అక్కాచెల్లెళ్ళు.

Sīta and Kamala are sisters.

rāmu bāgā caduvutāḍu. ranga bāgā caduvutāḍu.

రాము బాగా చదువుతాడు. రంగ బాగా చదువుతాడు.

Rāmu reads well. Ranga reads well.

rāmu (mariyu) ranga bāgā caduvutāru.

రాము (మరియు) రంగ బాగా చదువుతారు.

Rāmu and Ranga read well.

vāsu bāgā caduvutāḍu. vāsu maracipōtāḍu.

వాసు బాగా చదువుతాడు. వాసు మరచిపోతాడు.

Vāsu reads well. Vāsu forgets.

